విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగ్లవారం 28, మార్చి 2023

పోలవరం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలి

- సిద్దేశ్వరం అలుగునిర్మాణం చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో దీక్షలు
- దీక్షలను ప్రారంభించిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రామాంజనేయులు

విశాలాంధ్ర - నంద్యాల : పోలవరం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని, సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని సీపీఐ ఆధ్వర్యంలో దీక్షలను సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్ లు పాల్గొన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టర్ ఆఫీసుల ముందు పోలవరంప్రాజెక్టను ఎత్తు తగ్గించకుండా నిర్మించాలని పోలవరం నిర్వాసితులకు పరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలని సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని కోరుతూ రెండు రోజుల పాటు నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే నిరసన దీక్షలో మొదటిరోజు సోమవారం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన జరిగిన జరిగింది. ఈ దీక్షలో సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్. ఏపీ గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి మోటారాముదు, డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు కొమ్ము ప్రభాకర్, ఏపీ రైతు సంఘం జిల్లా కోకన్వీనర్ జి సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సామెల్,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, సిపిఐ గోస్పాడు మండల సహాయ కార్యదర్శి జిలాన్ భాష, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్, సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు కె సిద్దయ్య, ఏఐటీయూసీ నాయకులు రాణి లక్ష్మీదేవి దీక్షలో కూర్చున్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ సిపిఐ ఆళ్లగడ్డ కార్యదర్శి భాస్కర్, ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెన్నయ్య పాల్గొన్నారు. అనంతరం దీక్షనుద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించకుండా 45.72 మీటర్ల ఎత్తులో పూర్తిస్థాయిలో నిర్మించాలని, పోలవరం ప్రాజెక్టు తొలిదశ నిర్మాణం 41.15 మీటర్లు ఎత్తువరకేనంటూ కేంద్ర జలశక్తిశాఖ సహాయ మంత్రి ప్రహల్లాద సింగ్ పటేల్ పార్లమెంటులో చేసిన ప్రకటనను సిపిఐ రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మొదటి దశ పేరుతో 45.72 మీటర్లు కాంటూరు నుండి 41.15 మీటర్లకు ఎత్తు తగ్గించాలనడంతో జాతీయ ప్రాజెక్టు పోలవరం మినీ ప్రాజెక్టుగా మారనుందన్నారు. దీనివల్ల ప్రాజెక్టులో నీటి నిలువ 196.60టీఎంసీలు నుండి 92 టీఎంసీలుగా పరిమితం కానున్నదన్నారు. మొదటిరోజు నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే నిరాహార దీక్షకు టీడిపి తరఫున ఖలీల్ గారి ఆధ్వర్యంలో మద్దతు తెలపడం జరిగింది.

ప్రజల సమస్యలు పరిష్కరించలేని చేతకాని ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల ఎస్ఆర్బిసి కాలనీలో నిర్మించిన టిడ్కో గృహాల్లో మౌలిక వసతులు లేకుండా

ఆడంబరంగా ప్రారంభించి చేతులు దులుపుకున్న సండే ఎమ్మెల్యే అని టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పరోక్షంగా ఎమ్మెల్యే శిల్పా రవిని విమర్శించారు. సోమవారం భూమా జగత్ టిడిపి నాయకులతో కలసి ఎస్ఆర్బిసి కాలనీ, వైఎస్ఆర్ నగర్ లో నిర్మిస్తున్న టిడ్కో గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యే, అధికారులు మూడు నెలల క్రితం లబ్దిదారులకు గృహాలు పంచుతున్నామని ఆర్భాటంగా ప్రకటించారని కానీ ఒక్కరు కూడా నివాసం లేకపోవడం ఎమ్మెల్యే వైఫల్యం కాదా అని నిలదీశారు. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందని దానిపైన నంద్యాల సండే ఎమ్మెల్యే సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు టిట్కో గృహాలను 95% పనులు పూర్తి చేసిన ఘనత తమదేనని, నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న 5 శాతం కూడా పూర్తి చేయలేని చేతగాని ప్రభుత్వమని ఘాటుగా విమర్శించారు. భూమా నాగిరెడ్డి నంద్యాల ప్రజలకు 13000 వేల ఇల్లు కట్టించి సొంతింటి కల నెరవేర్చాలని అలాగే రోడ్ వైడ్నింగ్ చేయాలన్న భూమా నాగిరెడ్డి ఆశయమన్నారు. రోడ్ల వెడల్పు పూర్తయిందని, మళ్లీ టిడిపి అధికారంలోకి వస్తే పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చే విధంగా గృహాలను పంపిణీ చేస్తామని భూమా జగత్ హామీ ఇచ్చారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన పిడి

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: మండలంలోని కొండపల్లె గ్రామ సమీపంలో ఉపాధి హామీ పనుల్లో భాగంగా సరిహద్దు కందకాలు పనులను నంద్యాల జిల్లా డ్వామా పిడి రామచంద్రారెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వ్యవసాయ పనులు పూర్తి అయ్యాయని కూలీలు వలస వెళ్లకుండా సొంత గ్రామాల్లోనే పనులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. వేసవికాలం ప్రారంభమైంది, పని ప్రదేశానికి ఉదయం 6 గంటలలోపే కూలీలు పాల్గొనేలా చూడాలన్నారు. టర్పాన్ పట్టలతో నీడ సౌకర్యం కల్పించాలన్నారు. పనుల్లోకి వచ్చే ప్రతికూలికి ఏప్రిల్ నుండి రూ.272లు వేతనం పెంచడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏపీవో రవి ప్రకాష్,టెక్నికల్ అసిస్టెంట్లు షరీఫ్ భాష,కాలేశా,ఓబులరెడ్డి, పాల్గొన్నారు.

ఎంపీడీవోగా భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవోగా అదనపు బాధ్యతలను రుద్రవరం మండలం ఈవోపీఆర్డి భాగ్యలక్ష్మి సోమవారం చేపట్టారు.చాగలమర్రి ఎంపీడీవోగా ఉన్న షంషాద్బాను పదోన్నతిపై వెళ్లడంతో అప్పటి నుంచి ఏవో చంద్రశేఖర్ ఇన్చార్జ్ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం రుద్రవరం మండలం ఈవోపీఆర్డీ భాగ్యలక్ష్మిని చాగలమర్రి మండల ఇన్చార్జ్ ఎంపీడీవోగా నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో తాగునీటి, పారిశుధ్య సమస్యలు లేకుండా పరిష్కరిస్తామని తెలియజేశారు.

సీసీ రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో 30 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర పేర్కొన్నారు.ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల భిజెంద్ర రెడ్డి, సహకారంతో గ్రామంలో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తూన్నట్లు సర్పంచ్ చంద్ర పేర్కొన్నారు. మాజీ జెడ్ పి టి సి నజీర్,వైసీపీ నేత అబ్దుల్ సలాం, ఉప సర్పంచ్ బసాపురం ఇంతియాజ్, ఇతర నాయకులు, కార్యకర్తలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయంతో పెట్రోల్ బంక్ ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా భీమవరం గ్రామంలో సోమవారం

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆర్థిక సాయంతో నూతనంగా ఏర్పాటుచేసిన పెట్రోల్ బంక్ ను నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, కేడీసీసీ బ్యాంక్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ, బ్యాంకు ఎండిలు, అధికారులు హాజరయ్యారు. సహకార బ్యాంకుల ద్వారా అందించే వివిధ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అభివృద్ధి పథంలో నడవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, భీమవరం గ్రామ వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఆసరా సంబరాలు

విశాలాంధ్ర -మిడుతూరు : మండల కేంద్రమైన మిడుతూరులో వైఎస్ఆర్ ఆసరా మూడో విడత సంబరాలను మండల మహిళా ఐక్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వెలుగు ఏపీఎం కె.సుబ్బయ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జి .శ్యామలమ్మ, ట్రెజరీ డి. రమణమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు స్థానిక మండల మహిళా సమాఖ్య ఆవరణంలో స్థానిక శాసనసభ సభ్యుడు తోగూర్ ఆర్థర్ చేతుల మీదుగా వైయస్సార్ ఆసరా నిధుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పొదుపు మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

పంచాయతీకి పెరిగిన ఆదాయం

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు దినవారపు మార్కెట్ సంత, నిలపబడిన వాహనాల స్టాండ్ ,మరియు జంతు వదశాల ఎంపీడీవో శివరామయ్య, సర్పంచ్ ఎల్లమ్మ, ఈవో ఖలీల్ భాషా ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. 2023-2024 కాలానికి దినవారపు మార్కెట్11,76,000, నిలుపబడిన వాహనములు స్టాండ్ 10,11,000,82,000జంతువదశాల మూడింటిని షేక్ మహబూబ్ బాషా వేలం పాట నందు దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బాబు సాహెబ్, జూనియర్ అసిస్టెంట్ ఎం ఈశ్వరయ్య,సుభాషిని పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు గ్రామ పంచాయతీ 2023 - 2024 సంవత్సరం నకు సంబంధించిన వేలాలు సోమవారం సర్పంచ్ జయపాల్ అధ్యక్షత న జరిగాయి. సంత మార్కెట్ వేలాల్లో 30 మంది పాల్గొనగా గత ఏడాది రూ.3 లక్షల 38 వేలు జరగగా , ఈ ఏడాది సర్కారు వారి పాట రూ.2.30 లక్షల కు ప్రారంభించగా , పాటదారులు సోయల్ , మదార్ వలి , వజీర్ లు పోటా పోటీగా వేలాన్ని పాడగా, శివయ్య రూ.4 లక్షల 28 వేలకు పాట పాడి వేలం దక్కించుకున్నారు. బస్టాండ్ వేలం పాట గత ఏడాది రూ.4 లక్షల 45 వేలు జరగగా , ఈ ఏడాది సోయల్ అనే వ్యక్తి రూ.4.19 లక్షలు వేలం పాట దక్కించుకున్నారు. జంతు వధ శాల వేలం పాటలో గత ఏడాది రూ.1లక్ష 7 వేలు జరగగా, ఈ ఏడాది సలీమ్ అనే వ్యక్తి రూ.1లక్ష 61 వేలకు దక్కించుకున్నాడు. దింతో గ్రామ పంచాయతీ కి రూ.1లక్ష 44 వేల ఆదాయం లభించింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి హరిలీల, ఇఓఆర్డీ వెంకట రెడ్డి.గ్రామ పంచాయతీ సిబ్బంది రామాంజనేయులు,బాలవర్ధి పాల్గొన్నారు.

జడ్పీ హైస్కూల్లో సరస్వతి పూజ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని అంకిరెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం సరస్వతి పూజ ను నిర్వహించారు. పాఠశాల ఆవరణంలోని సరస్వతి గుడిలో వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పదవ తరగతి గదిలో సరస్వతి మాత చిత్రపటానికి వేదమంత్రాలతో పూజలు చేశారు.విద్యను బోధించిన గురువులు విద్యార్థులను ఆశీర్వదించారు. పూజ మహోత్సవంలో ఉపాధ్యాయులు బాలసుబ్బారెడ్డి, సూర్యనారాయణ, వెంకోబా రావు, కొండప్ప, ఉషారాణి, అరుణ శాంతి, నాగమణి బాయి,చిన్న బాలయ్య, శ్రీనివాసులు, పిడి రంగస్వామి, మహబూబ్ వలి, ఆదిశేషయ్య పాల్గొన్నారు.

రైతుల భూములు లాక్కుంటే ఉద్యమం తప్పదు

విశాలాంధ్ర -గడివేముల : అనుభవంలో ఉన్న రైతుల భూములు లాక్కుంటే ఉద్యమం తప్పదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి రంగానాయుడు అధికారులను,నాయకులను హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలోని కొర్రపోలురు గ్రామంలోని ఎస్ఆర్బిసి కాలువ పక్కన ఉన్న సర్వే నెంబర్ 11లో 220కేవి హై పవర్ సబ్ స్టేషన్ నిర్మించాలన్న పేరుతో బలవంతంగా అనుభవంలో ఉన్న రైతులను కాదని నాయకుల అధికారుల అండదండలతో భూములను ఆన్లైన్ లో ఎక్కించుకున్నారని, అనుభవంలో ఉన్న రైతులను పోలీసులతో బెదిరించారన్నారు. సాగుకు అనుకూలంగా ఉన్న భూమూలల్లో కాకుండా వేరొక చోట సబ్ స్టేషన్ వేయాలన్నారు.మండల వైస్సార్సీపీ నాయకుడు జడ్పీటీసీ ఆర్బీ చంద్రశేఖర్ రెడ్డి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా ఉందన్నారు. ఆర్ బి చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అండదండలతో ఒక్క కొర్రపోలురు గ్రామంలోనే 57ఎకరాలు ఆక్రమణ చేసారని ఇంకా మండలంలోని మిగితా గ్రామాల్లో ఇంకెన్ని వందల ఎకరాలు అక్రమణకు గురైన్నాయా తెలియాల

న్నారు.పెదరైతులకు చెందాల్సిన భూములు అధికార వైసీపీ నాయకుల చేతుల్లో ఉంటే రెవిన్యూ అధికారులు నిమ్మకు నిరీతినట్లు వ్యవహారిస్తున్నరన్నారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ఈ విషయాన్నీ సిపిఐ జాతీయ, రాష్ట్ర నాయకులకు తెలియజేసి ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా పక్కృద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రసాద్, ప్రతాప్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అహ్మద్ హుస్సేన్ మండల నాయకులు రాంప్రసాద్,రసూల్,సంజన్న,నబిసా బాధితరైతులు పాల్గొన్నారు.

ప్రజల కోసం... ప్రజలతోనే ఉంటా

విశాలాంధ్ర - అవుకు : పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కోసం ప్రజలతోనే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అవుకు మండల జడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి అన్నారు. అవుకు పట్టణంలో సోమవారం పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్సీ చల్లా భగీరథ్ రెడ్డి కుమారులు చల్లారాజ్యాభిషేక్ రెడ్డి, జూనియర్ చల్లా రామకృష్ణారెడ్డి లతో కలిసి ప్రారంభించి, పూజా కార్యక్రమాలు నిర్వహించి, వేద పండితులు ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు, చల్లా అభిమానులకు, వైసీపీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తన మామ మాజీ ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి, తన భర్త మాజీ ఎమ్మెల్సీ చల్లా భగీరథ్ రెడ్డి ఆశయాల సాధన కోసం, అవుకు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ప్రతి ఆడపడుచు కళ్ళల్లో ఆనందమే లక్ష్యంగా

ఆసరా మూడో విడత నగదు పొదుపు మహిళల ఖాతాలో జమ చేశారని అన్నారు. తన పార్టీ కార్యక్రమాలు అన్ని నూతనంగా ప్రారంభించిన కార్యాలయం నుండి జరుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా భక్తి టీవీ నూతన శోభకృత పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు చల్లా విక్రాంత్ రెడ్డి, చల్లా సాయి చరణ్ రెడ్డి, చల్లా సాయి చైతన్య రెడ్డి, చల్లా అభిమానులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాకు 104 కొత్త వాహనాలు మంజూరు

విశాలాంధ్ర -నంద్యాల : ఫ్యామిలీ ఫిజిషియన్ విధానంలో మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అదనంగా 104 కొత్త వాహనాలను ఐదింటిని మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని వైయస్ఆర్ సెంటినరీ హాలు ఆవరణలో 104వాహనాలను జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ నిశాంతి. టి, నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ఎమ్మెల్యే శిల్పారవి చంద్ర కిషోర్ రెడ్డి, జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖాధికారి డా.వెంకటరమణ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మనజీర్ జీలాని సమూన్ మాట్లాడుతూ జిల్లాలో మండలానికి ఒకటి చొప్పున 29 మండలాలకు 104 వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటికి అదనంగా మరో 5 కొత్త వాహనాలను ప్రభుత్వం మంజూరు చేసిందని,

మంజూరైన ఐదు వాహనాలను డోన్, ప్యాపిలి, బేతంచెర్ల, నంద్యాల, ఒకటి రిజర్వులో అనగా ఇతర వాహనాలు రిపేర్ లో వున్నప్పుడు ఈ వాహనం వినియోగిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. ప్రభావతి, 104 జిల్లా నోడల్ ఆఫీసర్ డా. జగదీష్ చంద్రారెడ్డి, 104 జిల్లా మేనేజర్ మొహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలో రక్షణ లేదు

విశాలాంధ్ర - నంద్యాల రూరల్: వైసీపీ వ్యవస్థాపకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క పార్టీ కార్యకర్తలకు రక్షణ లేదని ఎస్సీ సెల్ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దికేర కైలాస్ జగన్ ప్రభుత్వ పాలనపై ఒక పత్రిక ప్రకటనలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా జర్నలిస్టులకు అలాగే రాష్ట్రంలోని ప్రతిపక్ష వామపక్ష పార్టీల నాయకులకు గాని కార్యకర్తలకు గాని రక్షణ లేదన్నారు. కాగా ప్రజలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం ఏదంటే ఒక జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే దేశంలో ముందంజలో ఉందని ఆయన విమర్శించారు. ప్రధానంగా తన పార్టీలో ఉన్న దళిత ఎమ్మెల్యే ఉండవల్లి.శ్రీదేవి రక్షణ లేదు - నాకు ప్రాణహాని ఉందని బహిరంగంగా పత్రికల్లో తెలియజేయడం జరిగిందన్నారు. దీంతో వైకాపా ప్రభుత్వానికి ఇక పతనంప్రారంభమైందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సురబోయిన ఆర్ఎంపీ పుల్లయ్య, శివ శంకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలు ప్రారంభం

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని ఆయా గ్రామాలలో నూతనంగా నిర్మించిన సచివాలయాలను, ఆరోగ్య ఉప కేంద్రాలను సోమవారం ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే బిజెంద్ర రెడ్డిలు ప్రారంభించారు.

సోమవారం మండల పరిధిలోని పేరూరు, ఎల్లా వత్తుల, ఆలమూరు, చిత్రేనిపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాలను ,రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య ఉప కేంద్రం, నూతనంగా ఏర్పాటుచేసిన రహదారులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవరెడ్డి,పేరూరు సర్పంచి దేవదానం, ఆలమూరు సర్పంచ్ లక్ష్మీదేవి, చిత్రేనిపల్లె సర్పంచ్ వరలక్ష్మి, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, అయా శాఖల కు చెందిన ప్రభుత్వ అధికారులు,వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వైద్యం ద్వారా రుగ్మతలు తగ్గించవచ్చు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని అనంత జూనియర్ కళాశాలలో ప్రకృతి వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు.నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి పూణే వారి సహకారంతో వీర మురళీధర్ రెడ్డి ఫౌండేషన్, ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆళ్లగడ్డ, అనంత జూనియర్ మరియు డిగ్రీ కళాశాల లు కలిసి సంయుక్తంగా ఉచిత ప్రకృతి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. అంగన్వాడి టీచర్లకు, మహిళలకు డాక్టర్ వీరమురళీధర్ రెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ రకాల వ్యాధులు రుగ్మతలతో బాధపడే వారికి సలహాలు సూచనలు అందించి వారి సమస్యలకు పరిష్కారం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రవీంద్ర ప్రసాద్, సిడిపిఓ తేజేశ్వరి, విశ్రాంత ప్రధానిపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య లు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీదె అధికారం

విశాలాంధ్ర - బనగానపల్లి : 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు సీఎం కావడం ఖాయమని నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరు సీనయ్య , పట్టణ అధ్యక్షుడు ఖాసిం బాబు, వార్డు మెంబర్ ఆల్తాఫ్, అత్తర్ కలం, రాయలసీమ సలాం, ఆర్సి నాగిరెడ్డి, పవన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో 108 అసెంబ్లీ స్థానాల్లో మూడు పట్టభద్రుల స్థానాలు టిడిపి పార్టీకి స్పష్టమైన మెజార్టీ వచ్చిందని పేర్కొన్నారు. అదేవిధంగా శాసనసభ్యుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పంచమర్తి అనురాధ విజయం సాధించారని టిడిపి పార్టీలో ఆత్మ ధైర్యం పెరిగింది అన్నారు. వైసీపీ పార్టీ నిరాశ నీ స్పృహ కోరుకుపోయిందన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు.

అగ్రకుల మనువాద పార్టీలను తరిమికొడదాం

విశాలాంధ్ర - పాములపాడు : అగ్రకుల మనువాద పార్టీలలో స్వేచ్ఛ సమానత్వం లేదని అందుకే అగ్రకుల పార్టీలను తరిమికొట్టాలని బహుజన సమాజ్ పార్టీ నంది కొట్కూర్ అసెంబ్లీ ఇన్చార్జి ఎల్ స్వాములు పిలుపునిచ్చారు, మండల కేంద్రంలోని పాములపాడు లో సోమవారం స్వాములు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు స్వేచ్ఛ సమానత్వం లేదని ఒకరోజు కరోనా సమయంలో మాస్కులు లేవని ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు డాక్టర్ సుధాకర్ ను వేధింపులకు గురిచేసి పిచ్చోడిని తరిమినట్లు రోడ్లపై తరిమినందుకు మానసికంగా విసికి చనిపోయేటట్లు చేసిన ఘనత వైఎస్ఆర్సిపి పార్టీ దేనని అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటు వేశారని నెపంతో ఒక దళిత ఎమ్మెల్యే ఉండవెల్లి శ్రీదేవిని ఆమె ఆఫీసును తగలబెట్టి వ్యక్తిగత దూషణలకు దిగడం చంపుతామని బెదిరించడం ఎంత వరకు సమంజసం అని రోజు రోజుకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై దాడులు ఎక్కువయ్యాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, జయరాజు, అశోక్, ఇమ్మానుయేలు, తిరుపాలు, పకీరయ్య, దేవరాజు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నందికొట్కూరు : కార్మిక కర్షక సమస్యలు పరిష్కారం కోసం ఏప్రిల్ 5వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరావు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు ,సోమవారం నియోజక వర్గ పరిధిలోని 49 బన్నూరు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఓబులేష్ గ్రామ రైతులు ఎం శ్రీనివాసులు, ఎం వెంకటరమణ ,,బాలకృష్ణ ,బాబు ,జయన్న , కలాం, శివయ్య, సూర్యనారాయణ ,తదితరులు తదితరులతో కలిసి చలో ఢిల్లీ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రైతులు వ్యవసాయ కార్మికులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

ఓపెన్ స్కూల్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం పదవ

తరగతి ,ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల కేంద్రాన్ని నందికొట్కూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. గతంలో మాదిరిగానే పబ్లిక్ పరీక్ష కేంద్రాన్ని నందికొట్కూరు లో ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ గా కోరుతున్నామన్నారు. లేనిపక్షంలో విద్యార్థులను సమీకరించి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి మహానంది, తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేంద్ర, వినోద్, దినేష్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో 9 మంది డీబార్

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : మండలంలో జరుగుతున్న ఇంటర్ పరీక్షల్లో విద్యార్థుల డీబార్ కావడం కలకలం రేపుతోంది. వివరాలల్లోకెళ్తె మండలంలో పాణ్యం సిమెంట్స్ జూనియర్ కాలేజ్,గోరుమాను కొండ దగ్గర ఉన్న మోడల్ స్కూల్లో రెండు సెంటర్లలో ఇంటర్ ప్రథమ,ద్వితీయ పరీక్షలు జరుగుతున్న విషయం విధితమే.సోమవారం ద్వితీయ సంవత్సరం ఫిజిక్స్,ఏకనామిక్ పరీక్షలు జరుగుతున్న తరుణంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి మురళీ మోహన్ పరీక్షలు జరుగుతున్న కేంద్రాలలో పరీక్షలు జరుగుతున్న తీరును ఆకస్మికంగా తనిఖీ లు నిర్వహించారు. మోడల్ స్కూల్ నందు మాస్ కాపీయింగ్ కు పాల్పడిన 6 మంది విద్యార్థులను, పాణ్యం సిమెంట్స్ కాలేజ్ లో ముగ్గురు విద్యార్థులను డీ బార్ చేసినట్లు సమాచారం.అయితే మోడల్ స్కూల్ నందు 21 మంది విద్యార్థులు, పాణ్యం సిమెంట్స్ కాలేజీలో 7 గురు విద్యార్థులు మాస్ కాపీయింగ్ లో దొరికితే సంబంధిత యజమాన్యాల పక్షపాత వైఖరి తో రెండు పరీక్ష కేంద్రాలలో కేవలం 9 మంది విద్యార్థులకే చర్యలు తీసుకోవడం, తక్కిన వారిని వదిలేయడం ఎంతవరకు సమంజసం అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వాపోతుండడం కలకలం రేపడం గమనార్హం.

ఆటో ఢీకొని చిన్నారి మృతి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ఆత్మకూరు పట్టణంలోని గరీబ్ నగర్ లో నివాసముంటున్న మౌలాలి రహీమున్నిసా దంపతులకు ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె ఆసిఫా, మూడుసంవత్సరాల చిన్నారి అదే వీధికి చెందిన వ్యక్తి నిర్లక్ష్యంగా ఆటోను నడిపి ఢీకొనదంతో పాప మరణానికి కారణమయ్యాడు. ఈ ఘటనలో ఆసిఫాకు తీవ్రమైన గాయాలు కలగడంతో అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో కుటుంబ సభ్యులు బంధువులు సుఖ సంద్రంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఎస్సై కృష్ణమూర్తి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ముద్దాయి విచారణ చేపడుతున్నామని అన్నారు.

టిడిపికి ఓటేస్తే అన్ని కోల్పోతారు

విశాలాంధ్ర - వెలుగోడు : జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర లో చెప్పిన విదంగా 90 శాతం నెరవేర్చారని , టి.డి.పి పార్టీకి ఓటేస్తే పథకాలన్నీ రద్దు అవుతాయని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి విమర్శించారు.వెలుగోడు పట్టణంలో సోమవారం సాయంత్రం జగన్ ఆసరా 3 విడత కార్యక్రమం నిర్వహించారు. వెలుగోడు మండలం లో 879 పొదుపు సంఘాలకు గాను , 7 కోట్ల 26 లక్షల 6వేలు వడ్డీ మాఫీ జరిగింది. మహిళలు అందరికి ఇళ్ల స్థలాలు ఇస్తామని , కట్టు కోవడానికి రుణాలు ఇస్తామని అన్నారు. బోయరేవుల కు చెందిన అంజిని నాయక్ 6 సంవత్సరాల బాలుడు కు తల సెమియా వ్యాధితో బాధపడుతుండగా, సి.ఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.17 లక్షలు మంజూరు చేయించి , చెక్కు అందించారు. అలాగే మరణించిన వారి కుటుంబానికి జీవన జ్యోతి భీమా కింద రూ.2 లక్షలు రెండు కుటుంబాల కు అందించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ పుల్లయ్య , మహిళా ఐక్యసంగం అధ్యక్షురాలు సరస్వతి , ఎంపిపి లాలం రమేష్ , వెలుగోడు సర్పంచ్ జయపాల్, వైసీపీ నాయకులు ప్రభాకర రెడ్డి , తిరుపెమ్ రెడ్డి , సులేమాన్ , రామ్మోహన్ రెడ్డి , విజయభాస్కర రెడ్డి, శంషీర్ అలీ,పాల్గొన్నారు.

నేడు దుకాణాల వేలం

విశాలాంధ్ర -మిడుతూరు: మండల కేంద్రమైన మిడుతూరు గ్రామపంచాయతీ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్ లోని14 దుకాణాలను మంగళవారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి సుధీర్ కుమార్ సోమవారం తెలిపారు. గ్రామ సర్పంచ్ జయలక్ష్మమ్మ, ఈఓఆర్డి ఫక్రుద్దీన్ ల ఆధ్వర్యంలో 14 షాపులకు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలం పాటలో మిడుతూరు గ్రామపంచాయతీ చెందిన వారు మాత్రమే పాల్గొనాలని తెలిపారు. గ్రామ పంచాయతీ కి ఎలాంటి బకాయిలు ఉండరాదని పేర్కొన్నారు.

చిరుదాన్యాలతోనే అరోగ్యం

విశాలాంధ్ర - డోన్ రూరల్: చిరు ధాన్యాలతోనే మంచి పౌష్టికాహారం అందుతుందని ఐసీడీఎస్ సిడిపివో షంశాద్ బేగం అన్నారు. సోమవారం మండలం లోని కొత్తకోట గ్రామంలో ఐసీడీఎస్ సిడిపివో షంశాద్ బేగం మాట్లాడుతూ చిరుధాన్యాలు త్వరగా జీర్ణం అవుతాయన్నారు. తక్కువ కొవ్వు పదార్థాలు కలిగి ఉండడం వల్ల శరీరానికి ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. అధిక రక్తపోటు నియంత్రణ మరియు గుండెపోటు నివారణకు ప్రత్యేకం గా చిరుధాన్యాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జయమ్మ. సచివాలయ సిబ్బంది పద్మా వతి, విఆర్వో గోవిందు,అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : చిరుధాన్యాలు తీసుకుంటే ప్రజలకు ఆరోగ్యంగా ఉంటుందని ఏపీఎం అంబమ్మ తెలిపారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో సోమవారం ఏపిఎం అంబమ్మ ఆధ్వర్యంలో చిరుధాన్యాల మహోత్సవంలో భాగంగా పొదుపు మహిళలు, అంగన్వాడి కార్యకర్తలు, రైతు మిత్ర సంఘం వారితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అగ్రికల్చర్ ఏవో కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీఎం అంబమ్మ మాట్లాడుతూ చిరుధాన్యాలు వాడడం వలన మానవ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ పి ఓ అధ్యక్షుడు జగదీశ్వరుడు, ఎఫ్ పి ఓ సి సి కరుణాకర్, సీసీలు గాంధీ ,దన్ సింగ్ నాయక్, నాగేశ్వరరావు ,జైపాల్ ,జయలక్ష్మి ,ఎఫ్ ఓ పి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ,వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, మంగళవారం 28, మార్చి 2023

కొర్ర పంటలో కోత ప్రయోగం

విశాలాంధ్ర - సి. బెలగల్ : రైతు వేసిన కొర్ర పంటలో పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు. సోమవారం సి.బెళగల్ మండల పరిధిలోని పోలకల్లు గ్రామానికి చెందిన ఉలిగి సువర్ణ గారి భరత్ కుమార్ అనే రైతు వేసిన కొర్ర పొలం నందు గణాంకాల అధికారి ఆదినారాయణ మరియు మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ పర్యవేక్షణలో రైతు వేసిన కొర్ర పంట పొలం నందు ఐదు ఇంటూ ఐదు కొలతల ప్రమాణాలతో పంట కోత ప్రయోగం నిర్వహించగా దాదాపు 8 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేశారు. అదేవిధంగా జి రాముడి వేసిన కొర్ర పంట పొలమునందు కూడా పంట కోత ప్రయోగం నిర్వహించగా పది క్వింటాళ్ల కొర్ర పంట దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. అనంతరం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు కూడా ఎంతో కొంత కొర్ర పంటవేసుకోవడం వలన పశువులకు మేత మరియు కొర్ర పంట వలన ఖర్చు తక్కువతో ఎక్కువ ఆదాయం కూడా రావడం జరుగుతుందని కావున ప్రతి రైతు కొర్ర పంట వేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది వెంకటేష్ మరియు గ్రామ రెవెన్యూ సహాయకులు అలాగే రైతులు పాల్గొన్నారు.

బాబోయ్ ఎండలు

ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు

విశాలాంధ్ర - హొళగుంద :మండలంలో ఎండలు తీవ్రంగా ఉన్నాయి వేసవి ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రజలు ఫ్యాన్లు ఎయిర్ కూలర్ల వద్దకు చేరుకొని సేద తీరుతున్నారు. ఎండల నుండి ఉపశమనం పొందడానికి తాటి కాయలు, పుచ్చు కాయలు ,మజ్జిగ ,నీంబు షరబత్తులను ప్రజలు తాగుతున్నారు. వేసవి ఎండను లెక్కచేయకుండా ముస్లిం సోదరులు రంజాన్ ఉపవాస దీక్షలను పాటిస్తున్నారు .వేసవి ఎండలు తీవ్రంగా ఉండడంతో రద్దీగా ఉండే బస్టాండు మధ్యాహ్నం వెల వెల పోయింది ఎండకు తగ్గట్టు వర్షాలు కురిస్తే వాతావరణం చల్లబడుతుందని ప్రజలు పేర్కొన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున సంబంధిత అధికారులు ప్రజలు ఎక్కువ రద్దీగా ఉండే చోట మంచినీటి చలివేంద్రాలు మజ్జిగ కేంద్రాలను ప్రారంభించాలని విద్యా వంత యువకులు విజ్ఞప్తి చేశారు .ఎండకు ఫైర్లు దెబ్బతింటున్నాయని రైతులు ఆరోపించారు .మండలంలో వేసవి ఎండలు ఉగ్రరూపం దాల్చడంతో ప్రజలు బాబోయ్ ఇదేమి ఎండలంటున్నారు .మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య ఆరోగ్యాధికారి డాక్టర్ న్యూటన్ మాట్లాడుతూ ప్రజలు రైతులు ఇతరులు ఎండకు ఎక్కువసేపు తిరుగవద్దని అత్యవసరం ఉంటే తప్ప బయటకు రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎండలో ఎక్కువ తిరిగితే వడదెబ్బ వచ్చే ప్రమాదం ఉందని వడదెబ్బ సోకిన వారిని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువస్తే వెంటనే వైద్య చికిత్స అందిస్తామని అన్నారు. వేసవి ఎండలో ప్రజలు అధిక శాతం మంచినీటి త్రాగాలని వైద్యాధికారి డాక్టర్ న్యూటన్ విజ్ఞప్తి చేశారు.

బోగస్ పేరుతో నడుపుతున్న సీజనల్ హాస్టల్

విశాలాంధ్ర - హాలహర్వి : మండల పరిధిలోగూళ్యం, నిట్రావట్టి బిలేహాల్ గ్రామంలో సీజనల్ హాస్టల్ నడుపుతున్నారు .ఈ సీజనల్ హాస్టల్లో మొత్తం బోగస్ పేర్లు సీజనల్ హాస్టల్ అంటే తల్లిదండ్రులు పేదరికాన్ని అనుభవిస్తూ తాము వలసలు వెళ్లి పిల్లలను ఇంటిదగ్గర వదిలి వెళ్లినవారు .ఈ సీజనల్ హాస్టల్‌కు పిల్లలు అర్హులు అలా కాకుండా ధనవంతులు పిల్లలను దర్జాగా పేర్లు నమోదు చేసుకుని హాస్టల్స్ నడుపుతున్నారు. ఇలాంటి హాస్టల్స్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామములో ఉండే తల్లిదండ్రులు అంటున్నారు. హాస్టల్స్ లో పరిశీలించి నిజమైన విద్యార్థులకు న్యాయం చేయాలని వారంటున్నారు .సీజనల్ హాస్టల్ మండలంలో ఐదు ఉన్నాయి గూళ్యం నిట్రావట్టి, బిలేహాల్ లో రెండు ఈ హాస్టల్లో ఉన్నాయి. సీజనల్ హాస్టల్ అంటే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉండాలి అలా లేకుండా ఎవరి ఇంటికి వారిని పంపిస్తున్నారు .ఒక ట్యూషన్ మాదిరిగా పట్టుకొని హాస్టల్స్ లో నడుపుతున్నారు .ఈ హాస్టల్ పై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులంటున్నారు.

చురుగ్గా సాగుతున్న అభివృద్ధి పనులు

విశాలాంధ్ర - హొళగుంద : రాజా నగర్‌లోని కన్నడ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. ప్రదానోపాధ్యాయుడు మానప్ప చారి సెకండ్గ్రేడ్ మాస్టర్ పోతురాజు సోమవారం మాట్లాడుతూ నాడు నేడు రెండో పథకం ద్వారా పాఠశాలకు 22 లక్షల రూపాయలు మంజూరయ్యాయని అన్నారు. నేడు నాడు నిధులతో పాఠశాల ప్రహరీ గోడ వంటగది వాటర్ ఫిల్టర్ వాటర్ సంప్ హౌస్ పాఠశాల విద్యుత్ మరియు మైనర్ మరమ్మత్తు పనుల తోపాటు ఇతర అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు .పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ రంజాన్ బీ, వైస్ చైర్మన్ షేక్షావలి మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు

ఉపవాస దీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : పట్టణంలో ఉపవాస దీక్షలను ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని పట్టణ సీఐ మధుసూదన్ రావు పేర్కొన్నారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ లో ముస్లిం సోదరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు సేవాభావం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ ఇ మస్తాన్ వలి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కాపాడండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామ రెవిన్యూ పరధిలోనే సర్వే నెంబర్ 265/ఏ3 నందు గల 3, 30 సెంట్లు కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా గురౌతున్నా మండల రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని కర్నూలు జిల్లా కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ విభాగం జిల్లా రిప్రజేంటివ్ బొగ్గుల తిక్కన్న సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ ఆఫీసు నందు జరిగిన స్పందనలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకడబూరు గ్రామ రెవిన్యూ పరధిలోనే సర్వేనెంబర్ 262 నందు 8.47 ఎకరములు స్మశాన భూమికలదని, అందులో 5.19 సెంట్లలలో పోలీస్ స్టేషన్ అండ్ క్వార్టర్స్, స్మశానం కలదని గుర్తు చేశారు. అందులో మిగిలిన సర్వేనెంబర్ సబ్ డివిజన్ 262/ఏ3 నందు 3. 38 సెంట్లు ఓపెన్ సైట్ భూమి కలదని, సదరు భూమి రెండు మెయిన్ రోడ్లుకు యస్.సి కాలనీకి అందుబాటులో కలదన్నారు. సదరు భూమి సెంటు లక్ష రూపాయలకు పైగా విలువ చేస్తుందని, భూమి మొత్తం 3 కోట్ల రూపాయలపైగా విలువ చేస్తుందని కలెక్టర్ కు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా చూడాలని, ప్రభుత్వ భూమిలో ఇచ్చిన నకిలీ పట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

తుదిశ్వాస వరకు జగన్ తోనే ఉంటాం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : తుదిశ్వాస వరకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే నడుస్తామని వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి అన్నారు. సోమవారం పెద్దకడబూరులోని వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి స్వగృహం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంపురం రెడ్డి సోదరులు వైసీపీని వీడుతున్నట్లు ఓ చానల్ లో వచ్చిన వార్తలను వారు ఖండించారు. ఎమ్మిగనూరులో రాంపురం రెడ్డి సోదరులు పోటీ చేస్తున్నారని వచ్చే వార్తల్లో నిజం లేదని కొట్టిపారేశారు. 2024 ఎన్నికల్లో మంత్రాలయం నుంచి ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి మరో మారు పోటీలో ఉంటారని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, నాయకులు రవిచంద్రా రెడ్డి, గజేంద్ర రెడ్డి, శివరామిరెడ్డి, పూజారి ఈరన్న పాల్గొన్నారు.

గార్లదిన్నెలో పల్లకిల ఊరేగింపు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : ఎమ్మిగనూరు మండలం గార్లదీన్నే గ్రామంలో బీరలింగేశ్వర దేవర మహోత్సవం సందర్భంగా 8 పల్లకిలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ పల్లకి మహోత్సవంలో గార్లదిన్నే, చిన్న మరి వీడు, గొల్లల దొడ్డి, గాజులదిన్నె, పెద్ద మరి వీడు, చిన్నకొత్తిలి, అల్వాల, కులుమాల గ్రామాల పల్లకీలు పాల్గొన్నాయి. ఆయా గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్పందనలో ప్రజలు ఇచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఏ.భార్గవ తేజ సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక నగరపాలక సంస్థ సమావేశ భవనంలో కమిషనర్ స్పందన కార్యక్రమం నిర్వహించారు.రాజీవ్ నగర్ డ్రైనేజీ శుభ్రం చేయాలని, బిర్ల కాంపౌండ్ ఏరియా,,కొండారెడ్డి నగర్ లలో కొత్తగా డ్రెయిన్ నిర్మాణం చేపట్టాలని,వాసవి నగర్ మరియు సనత్ నగర్ లలో సరియైన రోడ్డు వ్యవస్థ లేనందున రాక పోకలకు తమ వీధి వారందరూ తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. నగర పాలక సంస్థ అడిషనల్ కమీషనర్ పి. వి. రామలింగేశ్వర్ , మేనేజర్ చిన్నరాముడు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర- పత్తికొండ: రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరుతూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 31న కర్నూల్ లో నిర్వహించే రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్ 1,గ్రూప్ 2, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 31న కర్నూల్ లో తలపెట్టిన రాష్ట్ర సదస్సుకు నిరుద్యోగులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి రవి, తుగ్గలి మండల కార్యదర్శి వినోద్, నాయకులు ఉపేంద్ర, విష్ణు, నితిన్ పాల్గొన్నారు.

వలలో చిక్కిన 15 కిలోల చేప

విశాలాంధ్ర - హొళగుంద : మండల కేంద్రంలో ఒక చేపల వ్యాపారికి సోమవారం 15 కిలోల చేప వలలో చిక్కింది. ఆ వ్యాపారి ఆ చేపను రెండు వేల రూపాయలకు అమ్ముడు పోయిందని వ్యాపారి జబ్బార్ ఇద్రీస్ చెప్పాడు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడంగ నీటిమడుగులో చేప దొరికిందని దాదాపు 15 కిలోల బరువు ఉన్నదన్నారు .చేపను స్థానికుడు వలి కొనుగోలు చేశారు. 15 కిలోల బరువు ఉన్న చేపను చూడడానికి ప్రజలు అధిక సంఖ్యలో గుమిగుదారు.

చలో ఢిల్లీకి బయలు దేరిన నాయకులు

విశాలాంధ్ర - కర్నూలు : దేశవ్యాప్తంగా ఆశ అంగన్వాడీ మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు కనీస వేతనం 26,000 అమలు చేసి, ఉద్యోగ భద్రత,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ మార్చి 28వ తేదీన నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొనేందుకు నంద్యాల, కర్నూలు జిల్లా నుండి పాల్గొంటామని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శులు లలితమ్మ రమేష్ బాబులు తెలిపారు.సోమవారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు అవుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం స్కీం కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా వారితో వెట్టి చాకిరి చేయించు కుంటున్నారని విమర్శించారు.. యూనియన్ రాష్ట్ర నాయకులు సుగుణమ్మ, చంద్రకళ, తిరిపాలమ్మ, రాధ, సుభాషిణి ఏఐటీయూసీ నంద్యాల జిల్లా నాయకులు అబ్బాసు వెళ్లారు.

రైతుల క్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - కృష్ణగిరి : రైతుల క్షేమమే వైసీపీ ప్రభుత్వం ముఖ్యదేయమని మండల అధ్యక్షులు డాక్టర్ వెంకటరామిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ కొరకు ఆయన భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే కంబాలపాడు, కృష్ణగిరి ఆగవేలి ,లక్కసాగరం గ్రామాల్లో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాలు ఉన్నాయన్నారు. కంబాలపాడు సబ్ స్టేషన్ కింద లోడు అధికమైతున్నందున కరెంటు కష్టాలతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. ఈ విషయంపై పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి ప్రత్యేక దృష్టి సారించి మండలంలో మరొక నూతన సబ్ స్టేషన్ మంజూరు చేయించిందన్నారు. సబ్ స్టేషన్ పనులు మూడు నెలల్లో పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ డి ఈ ప్రసాద్ రెడ్డి, కన్ స్ట్రక్షన్ డిఈ రాజేష్ ,ఏడి రమణారావు ,ఏఈ మద్దిలేటి కాంట్రాక్టర్ లక్క సాగరం విజయ్ రెడ్డి, గ్రామ నాయకులు డీలర్ రాముడు, తులసి గౌడ్ ,బసవరాజ్ ,బాలేశ్వరయ్య, రామాంజనేయులు, లైన్ మాన్ ధనుంజయ, విఆర్ఓ అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

పోలవరం ఎత్తు తగ్గించరాదు

సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పోలవరం ప్రాజెక్టు ఎత్తుతగ్గించరాదని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ రాష్ట్రసమితి పిలుపు మేరకు రెండురోజులు పాటు చేపట్టిన నిరాహారదీక్షలను సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య , సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు అవుల శేఖర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రదానకార్యదర్శి ఎన్ లెనిన్‌బాబులు ప్రారంబించారు. ఈ దీక్షా కార్యక్రమానికి సీపీఐ పట్టణ సహాయకార్యదర్శి సీ మహేష్ అద్యక్షత వహించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ బి గిడ్డయ్య ఆవులశేఖర్‌లు మాట్లాడుతూ విభజన సమయంలో నాడు పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి దానిని కేంద్రప్రభుత్వం నిధులతో పూర్తిచేయాలని చట్టంలో పొందుపర్చారన్నారు. కాని నేటికి కూడా ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి ప్రాజెక్టు నిర్మాణం త్వరగా పూర్తిచేసేందుకు ప్రభుత్వం సహకరించడం లేదన్నారు. దీనికి తోడు నేడు ప్రాజెక్టు ఎత్తును కుదించేందుకు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ప్రాజెక్టు పూర్తిగా 45.72 ఎత్తుఉంటే దానిని నేడు 41.15 ఎత్తుకు తగ్గించాలని కేంద్ర జలవనరుల శాఖ మంత్రి ప్రకటించడం దారుణమన్నారు. దీని వలన ఏపీ ప్రజలు తీవ్రంగా నష్టపోతామని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. దీనిపై పార్లమెంట్‌లో పార్లమెంట్ సభ్యులు మాట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికూడా మాట్లాడటం లేదన్నారు. 45.72 ఎత్తు ఉంటే 196.60 టీఎంసీల నీరు ఉంటుందని 534 గ్రామాలకు తాగునీరు ,7.80 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుందన్నారు. దానిని 41.15కు తగ్గిస్తే 92 టీఎంసీలకు పరిమితమైతుందన్నారు. దీనికి తోడు రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులకు నీరు అందించేందుకు అవకాశం ఉంటుందని విశాఖకు తాగుపుష్కలంగా లభిస్తుందన్నారు. రాష్ట్రప్రభుత్వం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులకు నిధులు కేటాయించి

పూర్తిచేయాలన్నారు. జిల్లాలో వేలాది మంది వలసలు పోతున్నా ప్రభుత్వం పటించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే పోలవరం ప్రాజెక్టు ఎత్తుతగ్గించరాదని , పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయాలని భవిష్యత్‌లో పెద్దఎత్తున ఆందోళన చేయడానికి ప్రజలను సమాయత్తం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ దీక్షా శిభిరాన్ని ఉద్దేశించి ఏపీ రైతుసంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి కె జగన్నాధం, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, రామకృష్ణారెడ్డిలు ప్రసంగించారు. ఈ దీక్షలలో సీపీఐ సీనియర్ నాయకులు మనోహర్‌మాణిక్యం, ఏఐటీయూసీ నగర సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, సీపీఐ నగర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా అద్యక్షులు శ్రీనివాసులు, ఏఐటీయూసీ నాయకులు రామాంజనేయులు, ,రాజు, కృష్ణ, ఈశ్వర్,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు శరత,సురేంద్ర, భద్రకుమార్,రామాంజనేయులు, సీపీఐ నాయకులు గిడ్డమ్మ,అమీనమ్మ, రేణుక, హిమాంబీ,నసిమాభీ, నౌషియాద్‌బేగం తదితరులు కూర్చున్నారు.

సేవా ముసుగులో భూ కబ్జాలు!

విశాలాంధ్ర - కృష్ణగిరి : ఒక వ్యక్తి సేవా ముసుగులో రామలింగేశ్వర స్వామివారి భూములను దోచేసుకున్న సంఘటన మండల పరిధిలోని చుంచరగుడి గ్రామంలో వెలుగులోకి వచ్చింది. ఇనాం భూములను అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ మహాదేవి తనయుడు గిడ్డయ్య, వైసిపి మండల యూత్ కన్వీనర్ లక్ష్మీ కాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి తాసిల్దార్ పురుషోత్తంకు ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో సేవ చేసేవారు ఇనాం భూములను వ్యవసాయం చేసుకొని అనుభవించాలి తప్ప వాటి ని అమ్మకూడదని వారు తెలిపారు. చుంచుఎర్రగుడి గ్రామంలో రామలింగేశ్వర స్వామికి సేవ చేస్తున్నానని జంగం కృష్ణయ్య ఇనాం భూమిని వ్యవసాయం చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు . దేవుని మాన్యమని మరిచిపోయి కొందరు సహకారంతో ఎవరికి తెలియకుండా గుట్టు

చప్పుడుగా అదే గ్రామంలో ఒక వ్యక్తికి లక్షల అర్పించి 5 ఎకరాల భూమిని అమ్మకం చేసి డోన్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్టర్ చేయించినట్లు తెలిసింది అన్నారు. గ్రామంలో విషయం తెలిసినప్పుడు నుండి ప్రజలు ఆగ్రహంతో ఉన్నట్లు వారు తెలిపారు ఈ విషయంపై ఉన్నతాధికారులు అమ్మిన వారిపై కొన్ని వారిపై సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారన్నారు. సేవ చేసినంత కాలం భూములను సాగు చేసుకుని జీవించాలి తప్ప వాటిని అమ్మే హక్కు వారికి లేదన్నారు. ఈ విషయంపై తాసిల్దార్ మాట్లాడుతూ గ్రామంలో విచారణ చేపట్టి త్వరలోనే చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

నిధులున్నా రోడ్లు వేయలేని దుస్థితి

విశాలాంధ్ర - పెద్దకడబూరు :నిధులు ఉన్నా రోడ్లు వేయలేని దుస్థితిలో ఆర్ అండ్ బి అధికారులు ఉన్నారని సీపీఐ ల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రమ్మైన పెద్దకడబూరులోని సీపీఐ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఇంత వరకు రోడ్లు వేయలేదని విమర్శించారు. చాలా రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, దీంతో రోడ్డు ప్రమాదాలు గురై ప్రాణ నష్టం జరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆరోపించారు. ఈ విషయంపై సీపీఐ ఆధ్వర్యంలో ఎన్ని సార్లు ధర్నాలు, రాస్తారోకోలు చేసినా ఆర్ అండ్ బి అధికారులు స్పందించకుండా నిద్ర మత్తులో ఉన్నారని తెలిపారు. ఎమ్మిగనూరు నుంచి కోసిగి, పెద్దకడబూరు నుంచి ఆదోని కి 20 కోట్లు విడుదల అయినా ఇంత వరకు అధికారులు రోడ్లు వేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడకపోతే సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ, నాయకులు తిక్కన్న, డోలు హనుమంతు, రెక్కల గిడ్డయ్య, ఏఐవైఎఫ్ నాయకులు జాఫర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు భయం వీడాలి

విశాలాంధ్ర -హొళగుంద :మండలంలోని ఇంగళదహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం హెడ్మాస్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సరస్వతి పూజ ఘనంగా జరిగింది .సరస్వతి మాత చిత్రపటానికి హెడ్మాస్టర్ శ్రీనివాసులు విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలు చేశారు .ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ పదో తరగతి చదివే విద్యార్థులు పరీక్షలు అంటే భయాన్ని విడనాడాలని విజ్ఞప్తి చేశారు . హెడ్ మాస్టర్ ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకుడు పరమేష పాల్గొన్నారు.

చెరువు స్థలం కబ్జాదారుడుపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- పత్తికొండ: పత్తికొండ చెరువు స్థలం కబ్జాదారుడుపై చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపాల్, సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి క్రాంతి నాయుడు లు డిమాండ్ చేశారు. సోమవారం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో చెరువు కింద ఆయకట్టు రైతులతో కలిసి నాలుగు స్తంభాల మండపం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీకి చెందిన సాబ్దిన్ నూరు భాష పురాతన కాలం నాటి చెరువు కట్ట కడగొమ్ము పూడ్చివేసి, పక్కన ఉన్న విలువైన స్థలాన్ని కబ్జా చేసేందుకు పూను కుంటుంటే, సంబంధిత అధికారులు తమకేమి పట్టనట్లు ఉండడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. చెరువు స్థలం కబ్జాకు గురికాకుండా, కడగొమ్ము ఆన వాళ్లను యధావిధిగా ఉండే విధంగా చూడాలని కోరారు. చెరువు స్థలం కబ్జాదారుడిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓ మోహన్ దాస్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష పార్టీల నాయకులు డి.రాజా సాహెబ్, తిమ్మయ్య చౌదరి, అశోక్ కుమార్, గుండు భాష, కడవల సుధాకర్, లక్ష్మీనారాయణ, గురుదాస్, పెద్ద ఈరన్న, రామాంజనేయులు, మీరా హుస్సేన్, దాదావలి, పాల్గొన్నారు.

మహిళలకు పెద్దపీట

విశాలాంధ్ర - పెద్దకడబూరు : రాష్ట్రంలోని మహిళలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని రంగాలలో పెద్దపీట వేశారని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం పెద్దకడ బూరులోని ఐకేపీ కార్యాలయం ఆవరణలో ఐకేపీ ఏపీఎం మహేష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ ఆసరా పథకం కింద మూడో విడత మెగా చెక్కు పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డితోపాటు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ భాగ్యమ్మ, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలలో 95 శాతం అమలు చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందని అన్నారు. అనంతరం వైఎస్ఆర్ ఆసరా పథకం మూడో విడత కింద మెగా చెక్కును మహిళలకు అందజేశారు. ఎంపిపి శ్రీవిద్య, జెడ్పీటీసీ రాజేశ్వరి, సర్పంచులు చంద్రశేఖర్, నాగరాజు, వైసీపీ నాయకులు గజేంద్రరెడ్డి, రవిచంద్రారెడ్డి, రఘురామ్, పూజారి ఈరన్న, శివరామిరెడ్డి, జాము మూకయ్య, ముక్కరన్న, అర్లప్ప, ఐకేపీ ఏరియా కో ఆర్డినేటర్ జనార్దన్, సీసీలు, పాల్గొన్నారు.

వెల్దుర్తి : మహిళలకు వైయస్సార్ ఆసరా ఒక వరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నవరత్నాలలో భాగంగా అక్క చెల్లెమ్మల పొదుపు సంఘాలకు బ్యాంకు రుణాలు నాలుగు జపాలుగా ప్రభుత్వం అందిస్తుందని వీటిని లబ్ధి పొందాలని పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి అన్నారు. సోమవారం మండల కార్యాలయం ఆవరణలో మండలంలోని పొదుపు సంఘాలతో భాగంగా మూడో విడత వైయస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ రాజేశ్వరి, సిసి లు చాముండేశ్వరి గౌడ్, పుల్లన్న, శివన్న ,ఇమామ్, ఫాతిమా, వైయస్సార్ మండల కన్వీనర్ రవి రెడ్డి ,మాజీ జడ్పిటిసి సమీర్ కుమార్ రెడ్డి ,బోయినపల్లి అశోక్ కుమార్ రెడ్డి, మండలంలోని వైయస్సార్ కార్యకర్తలు, ఆయా శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న గ్రూప్ 1,2,మెగా డీఎస్సి, పోలీస్ శాఖ పోస్టుల భర్తీకై మార్చి 31న కర్నూలులో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి యూ.కారుమంచి. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీ రాములు గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం ఎమ్మిగనూరు సీపీఐ కార్యాలయంలో జరిగిన ఏఐవైఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగాల భర్తీపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను మోసం చేస్తూ ప్రకటనలు చేస్తున్నారే తప్ప ఎక్కడా ఉద్యోగాల భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టడం లేదని, కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేస్తున్నారని, అదేవిధంగా రాష్ట్రంలో ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ అని చెప్పి వాటిని ఇంతవరకు నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు గ్రూప్ నోటిఫికేషన్, మెగా డీఎస్సి, పోలీస్ కానిస్టేబుల్,ఎస్ఐ పోస్టుల భర్తీ కోసం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై రామన్,రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర, లెనిన్ బాబు,నిరుద్యోగుల జేఏసీ కన్వీనర్ సిద్దిక్,సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య గారు హాజరవుతారని,కావున ఈ సదస్సుకు నిరుద్యోగులు,కానిస్టేబుల్, గ్రూప్, మెగా డీఎస్సి కోసం ఎదురుచూసే అభ్యర్థులు మార్చి 31న ఉద్యోగాల భర్తీ కోసం జరిగే రాష్ట్ర సదస్సుకు యువత తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజీవ్. ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

తొలగించిన కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వాలి

విశాలాంధ్ర బ్యూరో కర్నూల్ : ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అన్యాయంగా తొలగించిన 107 మంది ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం 104 వాహనాల ప్రారంబోత్సవం వద్ద అడ్డుకొని వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎస్. ము నెప్ప ,ఎన్ మనోహర్ మాణిక్యం ,జి .చంద్రశేఖర్ ,టి. రామాంజనేయులు తొలగించిన కార్మికులు రమణ, ఆదినారాయణ , వేణుగోపాల్, లక్ష్మన్న ,విజయమ్మ లు ఉన్నారు. 361 రోజుల నుండి కార్మికులు ఆందోళన చేస్తున్న హాస్పటల్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరియు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి , సజ్జల రామకృష్ణారెడ్డిలకు ఉద్యోగాలు ఇవ్వాలని చెప్పినప్పటికీ కలెక్టర్ ఇప్పటివరకు ఈ సమస్యను పరిష్కారం చేయలేదన్నారు. పరిష్కరించకపోతే ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటామన్నారు. ఆసందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.